క్లుప్తంగా

నిస్సహాయులకు చేయూత


మాట్లాడుతున్న డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి

ఓడీ చెరువు: నిస్సహాయకులకు ఆర్డీటీ సంస్థ ఎల్లప్పుడూ చేయూతనిస్తుందని సంస్థ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఓడీ చెరువు మండలం ఇనగలూరు గ్రామంలో ఆర్డీటీ సంస్థ సహాయంతో నూతనంగా నిర్మించిన 18 గృహాలకు మంగళవారం ప్రారంభోత్సవం చేశారు. ముఖ్య అతిథిగా డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, స్పెయిన్ దేశం నుంచి వచ్చిన స్పాన్సర్స్‌తో కలసి విచ్చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసమే సంస్థ పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఏటీఎల్ సుదర్శన్‌రెడ్డి,ఇంజినీర్ రమేష్, సీఓలు సురేష్, ఆనంద్, లబ్ధిదారులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కదిరి అర్బన్: మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తల హరిప్రసాద్ మంగళవారం తలుపుల మండలం సిద్ధగూరిపల్లిలోని సీఅండ్‌ఐజీ మిషన్ చర్చి అభివృద్ధికి రూ.10 వేలు విరాళం అందజేశారు. పార్టీ పట్టణాధ్యక్షుడు బాహుద్దీన్, మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ, లీగల్‌సెల్ నాయకులు లింగాల లోకేశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భోజనం పంపిణీ

మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లిలో ఉన్న 5 మసీదులకు మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బిర్యాని పంపిణీ చేశారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష ఉంటారని తనవంతు సాయంగా భోజన సదుపాయం కల్పించినట్లు బత్తల హరిప్రసాద్ పేర్కొన్నారు.

పేరూరులో రాతిదూలం లాగుడు పోటీలు


పోటీలను నిర్వహించిన దృశ్యం

రామగిరి: పేరూరులో గ్రామదేవత కొల్లాపురమ్మ ఆశీస్సులతో రాతిదూలం లాగుడు పోటీలు మంగళవారం నిర్వహించారు. ప్రథమ బహుమతిని గార్లెదిన్నకు చెందిన రామాంజనేయులకు రూ.30వేలు అందించారు. ద్వితీయ బహుమతి గంగవరానికి చెందిన గురుయాదవ్‌కు చెందిన వృషభాలు రూ.20వేలు గెలుపొందాయి. తోపుదుర్తికి చెందిన చెన్నప్ప వృషభాలు తృతీయ బహుమతి కింద రూ.10వేలు గెలుపొందాయి. నిర్వాహకులు దాసరి మోహన్‌బాబు, బెస్త వెంకటేశులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

చెన్నేకొత్తపల్లి: కస్తూరిబాగాంధీ బాలిక విద్యాలయంలో 6, 11 తరగతుల ప్రవేశానికి, 7, 8, 9 తరగతుల్లో మిగిలిన సీట్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎస్‌ఓ నరసమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

18న షూటింగ్ బాల్ జట్ల ఎంపిక

ఆత్మకూరు: ఈ నెల 18న అనంతపురం జిల్లా సీనియర్ బాలురు, బాలికల షూటింగ్ బాల్ జట్ల ఎంపికలు చేస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి నాగరాజు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న ఉదయం 10 గంటలకు సనప ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.8341411083లో సంప్రదించాలన్నారు.

నేటితో ముగియనున్న గడువు

చెన్నేకొత్తపల్లి: సెక్టార్ పరిధిలోని రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టుల దరఖాస్తులకు బుధవారంతో గడువు ముగియనున్నట్లు సీడీపీఓ కవితాదేవి తెలిపారు. స్థానికంగా ఉండే వివాహిత మహిళలు 10వ తరగతి పాసై ఉంటే అర్హులన్నారు. రామగిరి మండలం అంగన్‌వాడీ కార్యకర్తలు గరిమేకలపల్లి బీసీసీ, చెన్నేకొత్తపల్లి మండలంలోని గొల్లవాండ్లపల్లి బీసీఈ అంగన్‌వాడీ హెల్పర్లు రామగిరి మండలం రెండ్డివారిపల్లి ఓసీ, తిమ్మాపురం (మెయిన్) బీసీబీ, చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదింటి (మెయిన్) బీసీబీ ముష్టికోవెల (మెయిన్) బీసీబీ, ముష్టికోవెల (మెయిన్) ఓసీ కనుముక్కల బీసీడీ, పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.

వైభవంగా దుర్గమ్మ పార్వేట


పార్వేటలో ఉత్సాహంగా పాల్గొన్న యువకులు

కనగానపల్లి: మామిళ్లపల్లిలో మంగళవారం దుర్గమ్మ దేవతకు పార్వేట నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేశారు. సాయంత్రం దుర్గమ్మ దేవత ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పొలిమేర వరకు ఊరేగించి, పూజలు చేశారు. గ్రామంలోని యువకులు వేటలకు వెళ్లి తెచ్చిన కుందేళ్లను అమ్మ వారి ముందు జనం మధ్యలో వదిలి పార్వేట నిర్వహించారు.

సీఎం జగన్‌పై పెరిగిన నమ్మకం

• ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి


ప్రభుత్వ పనితీరుపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రజలలో రోజు రోజుకూ నమ్మకం, విశ్వాసం పెరుగుతోందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం బుక్కపట్నం మండలం రాశింపల్లిలో 'జగన్ నువ్వే మా నమ్మకం, మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు నాలుగేళ్లలో ఎంత లబ్ధి చేకూరిందో వివరించారు. లబ్ధిదారులు 8296082960 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి ప్రభుత్వానికి మద్దతు తెలిపారు.

సమస్యలు పరిష్కారం..

గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయుక్తంగా ఉందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. గూనిపల్లి పంచాయతీ రాశింపల్లితండా, రాశింపల్లిలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, జిల్లా యూత్ నాయకుడు గోవర్దన్‌రెడ్డి, హనుమంతరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగి జావా వరం

పుట్టపర్తి సత్యసాయి సెంట్రల్ ట్రస్టు వారు అందిస్తున్న రాగి జావా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వరమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆయన రాశింపల్లి ప్రాథమిక పాఠశాలలో రాగి జావా అందించే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులు రత్నాకర్, ఇతర సభ్యులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

• యువతకు పూలే ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గూనిపల్లి పంచాయతీ రాశింపల్లిలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు.

• గూనిపల్లి సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడంతో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఆమె మృతికి మౌనం పాటించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ఓడీ చెరువులో నేడు గడపగడపకూ..

ఓడీ చెరువు: ఓడీ చెరువు సచివాలయం-1 పరిధిలోని మారేవాండ్లపల్లి, బాబా సాహెబ్ పల్లిల్లో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల క్రిష్టారెడ్డి మంగళవారం తెలిపారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు

• ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి


సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

నల్లచెరువు: అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం లబ్ధిదారులకు పథకాలను అందిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండలంలోని ఓరువాయి సచివాలయం పరిధిలోని మద్దేపల్లిలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి ఎంత లబ్ధి చేకూరిందో వివరించారు. గ్రామస్తులు తమ గ్రామానికి సిమెంట్ రోడ్డు వేయాలని కోరగా, సంబంధిత ఇంజినీరింగ్ అసిస్టెంట్‌తో మాట్లాడి ఎస్టిమేట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ మధునాయక్‌తో అర్హత కలిగిన వారికి పట్టాలిచ్చే విధంగా చూడాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ప్రజలకు మంచి జరుగుతున్న తీరును చూసి ఓర్వలేని చంద్రబాబు నాయుడు ఎల్లో మీడియాను అడ్డు పెట్టుకొని ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాలు చేపడుతున్నాడని దుయ్యబట్టారు. చంద్రబాబు కుట్రలను ప్రజలే తిప్పికొట్టాలన్నారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల అనుమతితో స్టిక్కర్లను వారి డోర్లకు అతికించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ జోనల్ ఇంచార్జ్ కె.రమణారెడ్డి, ఎంపీడీఓ శకుంతల, వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రామలక్ష్మమ్మ, సర్పంచ్ గంగాదేవి, సింగల్ విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, నాయకులు నరసింహారెడ్డి, పల్లె వెంకట రెడ్డి, బర్ర శివారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, పీఆర్.శంకర, కుమార్ నాయుడు, శ్రీరాములు, సానే హరినాథ్‌రెడ్డి, చిన్నపల్లి హరి, యనమల హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష

నల్లచెరువుల మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే సిద్దారెడ్డి సమావేశం నిర్వహించారు. మండలంలో ఇప్పటివరకు జరిగిన మొత్తం పనులకు సంబంధించి ఎం బుక్ రికార్డు చేసి బిల్లులు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.

పరామర్శ

నల్లచెరువులో నివాసముండే వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ రాజప్ప ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని ఇంటికి తిరిగొచ్చిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలన్నారు.

నేడు కదిరిలో..

కదిరి టౌన్: అడపాల వీధి 1,2 సచివాలయాల పరిధిలోని 4, 5 వార్డుల్లో పంచాయతీరాజ్ కార్యాలయం నుంచి బుధవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

కదిరి టౌన్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే అని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి తెలిపారు. జయంతి సందర్భంగా స్థానిక పూలే విగ్రహానికి మంగళవారం ఎమ్మెల్యే సిద్దారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాలికల కోసం పాఠశాలలను ఏర్పాటు చేసి స్త్రీ విద్యను ప్రోత్సహించారన్నారు.

జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం


వృద్ధులతో వివరాలు ఆరా తీస్తున్న కోటి సూర్యప్రకాష్‌బాబు


కుమ్మరవాండ్లపల్లిలో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న నాయకులు

ఎన్‌పీ కుంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిపించుకుందామని ఎంపీపీ ఈటె రాము అన్నారు. వంకమద్ది గ్రామంలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ రాధ ఆధ్వర్యంలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో కలిసి ప్రతి ఇంటికి తిరిగారు. అలాగే పీ. కొత్తపల్లి, మల్రికొమ్మదిన్నె, టీఎస్ పల్లి గ్రామాలలో మా నమ్మకం నువే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజారంజక పాలన

బత్తలపల్లి: ప్రజారంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందాం అంటూ ఏపీ కురుబ కార్పోరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు పిలుపునిచ్చారు. మంగళవారం బత్తలపల్లి ఎస్సీ కాలనీలో 'నువ్వే మా నమ్మకం జగన్' అనే కార్యక్రమాన్ని సర్పంచు అక్కిం కాశమ్మ, మాజీ జెడ్పీటీసీ సభ్యులు అక్కిం నరసింహులుతో కలిసి ఆయన నిర్వహించారు. కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, సచివాలయాల మండల కన్వీనర్ జయరామిరెడ్డి, సంగాల రాజారెడ్డి, యర్రభూమి రాజశేఖర్‌రెడ్డి, ముద్దనపల్లి సాంబశివుడు, కాటమకుంట ప్రసాద్‌రెడ్డి, కొండారెడ్డి, వెంకటరెడ్డి, నారాయణస్వామి, తదితరులున్నారు.

అనూహ్య స్పందన

తాడిమర్రి: మండలంలోని గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, వలంటీర్లు, గృహ సారథులు నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తోంది. మంగళవారం తాడిమర్రి, శివంపల్లి, మద్దులచెర్వు, పెద్దకోట్ల, చిల్లకొండయ్యపల్లి, ఎం.అగ్రహారం తదితర గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఇళ్లకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లోగోను ఇళ్లకు అతికించారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు

చెన్నేకొత్తపల్లి: వైఎస్సార్ సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు అందాయని జెడ్పీటీసీ గోవిందరెడ్డి తెలిపారు. మంగళవారం ఓబుళంపల్లి, బసంపల్లి, వెంకటంపల్లి, ప్యాదింటి, మేడాపురంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని చేపట్టారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణా రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు డోలు రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ వెంకటరెడ్డి, సర్పంచ్‌లు జయరామిరెడ్డి, ఓబుశేసు, చెన్నారెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కదిరి మండలంలో...

కదిరి అర్బన్: మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి, కే. బ్రాహ్మణపల్లి, ఎగువపల్లి, పట్నం, కాళసముద్రం సచివాలయ పరిధిలో మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి స్టిక్కర్లు అంటించారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తల హరిప్రసాద్, కే. బ్రాహ్మణపల్లిలో నాయకులు మధుకర్‌రెడ్డి, పట్నం పంచాయతీలో వైస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్‌లు సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. పార్టీ పట్టణాధ్యక్షుడు బాహుద్దీన్, మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ, లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు లింగాల లోకేశ్వరెడ్డి, బత్తల ఆదినారాయణతో పాటు పలువురు పాల్గొన్నారు.

10వ వార్డులో..

కదిరి టౌన్: పట్టణంలోని 10వ వార్డు గాంధీనగర్, దొడ్లడైరీ, పోలీస్ ముసలయ్య వీధి, గౌస్ పీర్ వీధుల్లో మంగళవారం వార్డు కౌన్సిలర్ ఎస్ దిల్షాదున్నీషా, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు కె.ఎస్ బహుద్దీన్ ఆధ్వర్యంలో జగనన్నే మా నమ్మకం, మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి లింగాల లోకేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పథకాలన్నీ అందుతున్నాయా?

కొత్తచెరువు: 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా కొత్తచెరువులో నాయకులు ప్రచారం నిర్వహించారు. పథకాలన్నీ అందాయా? అంటూ అడిగి తెలుసుకున్నారు. సింగిల్ విండో మాజీ అధ్యక్షులు రెడ్డప్పరెడ్డి, మటన్ శంకర్, సచివాలయ కమిటీల చైర్మన్ సాంబశివారెడ్డి, నాగరాజు, గిరి, సుబ్బారావు, చంద్రసాయి, క్రిష్ణమూర్తి, బర్కత్, తదితరులున్నారు.


చెన్నేకొత్తపల్లి మండలం ఓబులంపల్లిలో ..

రథోత్సవానికి విరాళం

ధర్మవరం అర్బన్: లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో రథోత్సవానికి రథసారథి, గుర్రాలను చేయించేందుకు భక్తులు రూ. 1,00,116 విరాళం అందించారు. దేవాలయంలో మంగళవారం గుడ్డిబావివీధికి చెందిన ఏటూరి రజనీకాంత్, భార్య సుగుణ ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రమణ్యంకు నగదు అందించారు.

దంపతులకు గాయాలు

తనకల్లు: చీకటిమానిపల్లి వద్ద జాతీయరహదారిపై మంగళవారం బైక్ అదుపు తప్పడంతో దంపతులు గాయపడ్డారు. నల్లచెరువుకు చెందిన హైదర్‌వలి, షామీరా అన్నమయ్య జిల్లా మొలకలచెరువుకు ద్విచక్ర వాహనంలో బయలుదేరారు. గ్రామం సమీపంలోకి రాగానే రోడ్డుపై కుక్క అడ్డంగా వచ్చింది. దీంతో బైక్ అదుపుతప్పడంతో హైదర్‌వలికి భుజం , షామీరాకు తలకు, ముఖంపై గాయాలయ్యాయి. స్థానికులు తనకల్లు ఆసుపత్రికి తరలించారు.

రత్నాకర్‌ను కలిసిన సోమశేఖర్‌రెడ్డి

పుట్టపర్తి: సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులు రత్నాకర్‌ను ఆయన స్వగృహంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, సీఈసీ సభ్యులు కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి కలిశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ట్రస్టు ఆధ్వర్యంలో రాగి జావా అందించటం మంచి పరిణామమన్నారు. కృతజ్ఞతలు తెలిపారు.

రహదారి విస్తరణకు హద్దులు

తాడిమర్రి: తాడిమర్రిలో రహదారి విస్తరణకు అధికారులు మంగళవారం హద్దులు గుర్తించారు. ఆర్అండ్‌బీ ఏఈఈ హారిక, మండల సర్వేయర్ మంజుల, వీఆర్‌ఓ రాజకుళ్లాయప్ప పోలీసుస్టేషన్ నుంచి తూర్పు చెరువుకట్ట వరకు హద్దులు గుర్తించారు.

విధులకు ఆలస్యంగా పోస్ట్ మాస్టర్

• ఖాతాదారులకు ఇబ్బందులు

కదిరి అర్బన్: పట్నం పోస్టమాస్టర్ శివయ్య ప్రతి రోజు విధులకు ఆలస్యంగా వస్తుండడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు వివిధ రకాల ఖాతాలు 6 వేలవరకు పోస్టాఫీసులో ఉన్నాయి. శివయ్య అనంతపురంలో నివాసం ఉంటూ రోజు ఉదయం 11–30 గంటలకు పైగానే విధులకు హాజరవుతున్నారు. నిబంధనల ప్రకారం ఉదయం 9 గంటలకే పోస్టాఫీసు తెరవాలి. పోస్టాఫీసులోని ఖాతాదారులు చాలావరకు కూలీనాలీ చేసుకుని జీవించేవారు. పోస్టాఫీసుకు వెళ్లాలంటే ఆరోజు కూలిపనులు మానుకోవాల్సి వస్తోందని వారు వాపోయారు. ఈ విషయంపై కదిరి పోస్టల్ ఇన్‌స్పెక్టర్ జిలానీ బాషాను వివరణ కోరగా.. విచారించి ఆలస్యంగా వస్తున్నట్లయితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఖాతాదారులకు ఇబ్బందులు పెడితే ఉపేక్షించేది లేదన్నారు.

పోతులయ్య స్వామికి బోనాలు

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని తుమ్మల గ్రామంలో మంగళవారం పోతులయ్య స్వామికి బోనాలను సమర్పించారు. మహిళలు ఉదయమే బోనాలు తలపై ఎత్తుకొని స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. స్వామి వారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

అక్కాచెల్లెమ్మల అభ్యున్నతే ధ్యేయం


మహిళలకు ఆసరా మెగా చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

• ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

తాడిమర్రి: అక్కాచెల్లెమ్మల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం ఎదురుగా వైఎస్సార్ క్రాంతి పథకం కార్యాలయం అధికారులు మంగళవారం నిర్వహించిన స్వయం సహాయక సంఘాల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆసరా పథకం కింద రూ.3.10 కోట్ల మెగా చెక్కును అందించారు. డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, మహిళలు, అధికారులతో కలసి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో కేవలం రూ.1.32 కోట్లు మాత్రమే మహిళలకు ఇవ్వగా, మూడు విడతల్లోనే తాము వైఎస్సార్ ఆసరా ద్వారా రూ.9.30 కోట్లు, సున్నా వడ్డీ రూ.3.07 కోట్లు మొత్తం రూ.12.40 కోట్లు స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. కుటుంబంలో పిల్లల ఆలనపాలన, కుటుంబ ఖర్చులు చూసుకునేది మహిళలే కాబట్టి మహిళల సంక్షేమానికి సీఎం పెద్దపీట వేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల్లో 45 ఏళ్లు నిండిన మహిళలకు వైఎస్సార్ చేయూత, పిల్లలను బడికి పంపే తల్లులకు అమ్మఒడి, జగనన్న తోడు పథకాలతో ప్రభుత్వం భరోసా ఇస్తోందన్నారు. సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆయన మహిళలను కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ విజయలక్ష్మీ, ఏరియా కో ఆర్డినేటర్ రామేశ్వర్‌రెడ్డి, ఏపీఎం సాంబశివుడు, సీసీలు నారాయణమూర్తి, మస్తానప్ప, గంగాధర్, సర్పంచులు బండారు బాలమ్మ, వెంకటనారాయణరెడ్డి, పుల్లయ్య, నారాయణ స్వామి, వైస్ సర్పంచ్ తాడిమర్రి రమణారెడ్డి, వైస్ ఎంపీపీలు యర్రగంగు కృష్ణమనాయుడు, బీసాని లింగమ్మ, ఎంపీటీసీలు పెద్దన్న, చంద్రబాబు, సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు పొరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, అగిలే శంకర్‌రెడ్డి, జొల్లిరెడ్డి అశ్వర్థ, వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, పొళ్యం రమణ, మాజీ ఎంపీపీ వడ్డి గోపాల్‌రెడ్డి, మారక శివారెడ్డి, మదమంచి మల్లికార్జున నాయుడు, గద్దె పురుషోత్తంరెడ్డి, సన్నప్పయ్య, పరమేశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు బత్తలపల్లిలో..

బత్తలపల్లి: బత్తలపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు బుధవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీదేవి, ఏపీఎం సుదర్శన్‌రాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి తెలిపారు. మూడవ విడత ఆసరా పథకాన్ని ప్రారంభించి మెగా చెక్కును బత్తలపల్లి మండల మహిళా సభ్యులకు అందజేస్తారన్నారు. మహిళా సంఘాల్లోని సభ్యులతో పాటు ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు తదితరులు హాజరు కావాలని కోరారు.


సమావేశానికి హాజరైన మహిళలు

పూలే ఆశయాలు కొనసాగిద్దాం


నసనకోట పాఠశాలలో పూలే జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


పుట్టపర్తి ఆర్టీసీ కార్యాలయంలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీపీటీఓ మధుసూదన్

పుట్టపర్తి టౌన్: మహాత్మా జ్యోతిరావ్ పూలే జీవిత ఆశయాలను కొనసాగిద్దామని జిల్లా ప్రజా రవాణా అధికారి (డీపీటీఓ) మధుసూదన్ పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి పట్టణంలో ఉన్న ఆర్ఎం కార్యాలయంలో పూలే జయంతిని డిపో మేనేజర్ ఇనయతుల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి డీపీటీఓ మధుసూదన్ పూలమాల వేసి నివాళర్పించారు. కార్యక్రమంలో పీఓ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూలే జయంతి

రామగిరి: మండలంలోని పేరూరు, నసనకోట గ్రామాల్లో గల బీసీ (బాలుర, బాలికల) పాఠశాలల్లో మహాత్మాజ్యోతిబా పూలే జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా పాఠశాలల్లో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.

పూలే సేవలు మరువలేనివి

ఓడీ చెరువు: వెనుకబడిన తరగతుల అభివృద్ధికి కృషి చేసిన మహాత్మ జ్యోతిబా పూలే సేవలు మరువలేనివని బీసీ హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు ఎం.ఎస్.షబ్బీర్ అన్నారు. జ్యోతిబా పూలే 196వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నహంతుల్లా, వెంకటరమణప్ప, అక్కులప్ప, బాబా, దొడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో..

చెన్నేకొత్తపల్లి: పూలే జయంతి వేడుకలను స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఎంపీపీ మజ్జిగ అంజలి, జెడ్పీటీసీ గోవింద రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణా రెడ్డి, ఎంపీటీసీ పవన్‌కుమార్ రెడ్డి, నాయకులు సన్నాయప్ప, శ్రీనాథ్ కురుబ నాగేష్ పాల్గొన్నారు.

పోరాటయోధుడు పూలే..

ధర్మవరం అర్బన్: బడుగు బలహీనవర్గాలకు అండగా నిలిచిన పోరాటయోధుడు జ్యోతిరావ్ పూలే అని, అలాంటి నాయకుని అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. మహాత్మా జ్యోతిరావ్‌పూలే 196వ జయంతి సందర్భంగా స్థానిక కాలేజి సర్కిల్‌లోని జ్యోతిరావ్ పూలే విగ్రహానికి మంగళవారం యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి, యూటీఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనాన్ని ఎండగట్టిన తొలి తరం సాంఘిక విప్లవకారుడు పూలే అన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఆంజనేయులు, లక్ష్మయ్య, గోపాల్‌రెడ్డి, రామంజినేయులు, సురేష్, అమర్‌నాథ్‌రెడ్డి, రామంజినేయులు, నాగేశ్వర్‌రెడ్డి, వేణుగోపాల్, సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

• బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావ్‌పూలే విగ్రహానికి పూలమాలలు వేశారు. బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు ఈశ్వరయ్య, బలరాం, బీకే ముత్యాలప్ప, ఉరుకుందప్ప, మాజీ అధ్యక్షుడు యజ్ఞన్న, నాయకులు కృష్ణమూర్తి, లక్ష్మణుడు, సుబ్రమణ్యం, శివ, పెద్దన్న, క్రిష్టప్ప, మల్లికార్జున, ఈశ్వరయ్య, రాంప్రసాద్, నరసింహులు తదితరులు నివాళులు అర్పించారు.

వైఎస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో..

ధర్మవరం: పట్టణంలోని కాలేజి సర్కిల్‌లో మంగళవారం మహాత్మ జ్యోతిరావ్‌పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వైఎస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అమరనాథ్‌రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాత్మా జ్యోతిరావ్‌పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ పాటుపడాలని తెలిపారు. సోషల్ మీడియా రాజశేఖర్‌రెడ్డి, వాల్మీకి దిలీప్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.